










శంషాబాద్ సిద్ధేశ్వరాలయంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు


శంషాబాద్ శృంగేరి శంకరమఠంలో రాజరాజేశ్వరిగా...


హైదర్‌గూడ అలీపోచమ్మ ఆలయంలో...

ఆధ్యాత్మిక శోభితం

దేవీ శరన్నవరాత్రి పర్వదినాల సందర్భంగా కాలనీలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో నవరాత్రుల పాటు పూజలతోపాటు అమ్మవారి మండపాల వద్ద అన్నప్రసాద వితరణలు సందడిగా సాగాయి. దీంతో వాడవాడలా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

– రాజేంద్రనగర్ జోన్ బృందం


మణికొండ క్వార్టర్స్‌లో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్...


కోట మైసమ్మ ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు


బుద్వేల్‌లో...

శివాలయ దారిని తెరిపించాలని వినతి


బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

రాజేంద్రనగర్: శివరాంపల్లి స్వామి వివేకానంద నగర్ కాలనీలోని పురాతన శివాలయానికి వెళ్లే దారిని తెరిపించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ... శివాలయానికి వెళ్లకుండా హార్టికల్చర్ యూనివర్సిటీ అధికారులు అడ్డుగోడను కట్టి మూసి వేశారన్నారు. భక్తుల దర్శనార్థం గోడకు ద్వారం ఏర్పాటు చేయాలని కోరారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, డివిజన్ అధ్యక్షుడు జి.బాబురావు, అనిత, ఇ.శ్రీనివాస్, రంగా రజనీకాంత్, తనజీ, బలిందర్ తదితరులు పాల్గొన్నారు.



























పారిశుద్ధ్య కార్మికుల సేవలు భేష్



కార్మికులకు బోనస్ అందజేస్తున్న వైస్ చైర్మన్ విజయబాబు, కౌన్సిలర్లు

మణికొండ: పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని... వారిని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలుస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోపాల విజయబాబు అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో దసరా పండుగను పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు, విద్యుత్ కార్మికులకు, వాటర్ లైన్‌మెన్‌లకు బోనస్ అందజేశారు. మొత్తం 30 మందికి కలిపి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జి.శివారెడ్డి, ఎ.దుర్గేష్‌యాదవ్, ఆర్.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన పూలు, పండ్ల ధరలు





శేరిలింగంపల్లి: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పండ్లు, పూలు, గుమ్మడికాయల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బంతిపూలు కిలో రూ.80 నుంచి రూ.100 వరకు పలకగా, గుమ్మడికాయలు రూ.40 నుంచి రూ.50 కిలో చొప్పున విక్రయిస్తున్నారు. బంతిపూల మూర రూ.40 గా విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఇళ్లలో పూజలతో బాటు వాహనాల పూజకు ప్రాధాన్యత ఇవ్వడంతో పూలు, పండ్లు, గుమ్మడికాయలు తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సి వస్తోందని వినియోగదారులు చెబుతున్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

బండ్లగూడ: స్వచ్ఛ ఆటో కార్మికులు చెత్తను తడి, పొడిగా వేరు చేసి సేకరించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. శంషాబాద్‌లోని కొత్వాల్‌గూడలో ఉన్న డంపింగ్ యార్డును ఆయన సందర్శించారు. తడి చెత్తను ఎరువుగా మార్చడం, పొడి చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కి తరలించడం, క్లీనింగ్ పనులను పరిశీలించారు. అలాగే తడి, పొడి చెత్త వ్యర్థాల ప్రాసెసింగ్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, శానిటరీ జవాన్లు రాము, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







ఘనంగా సద్దుల బతుకమ్మ



ఊట్‌పల్లి సదరన్ వెంచర్ కాలనీలో చిన్నారి...

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే సద్దుల బతుకమ్మ వేడుకలను రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి మహిళలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా బతుకమ్మలను అందంగా పేర్చి బతుకమ్మ పాటలతో ఆడి పాడి స్థానికంగా ఉన్న చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

– రాజేంద్రనగర్ జోన్ బృందం



గాంధీనగర్ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు



కిస్మత్‌పూర్‌లో బతుకమ్మతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్,



రాజేంద్రనగర్‌లో...



ఓంనగర్ కాలనీలో కార్పొరేటర్ శ్రీలత



కట్ట మైసమ్మ ఆలయ ఆవరణలో...



బండ్లగూడలో బెంగాల్ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు



లంగర్‌హౌస్‌లో..

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మహ్మద్ అజర్ (ఫైల్)

అత్తాపూర్: గుర్తు తెలియని లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మరణించాడు. అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటరామిరెడ్డి సమాచారం మేరకు... శుక్రవారం తెల్లవారుజామున పి.వి.నర్సింహారావు ఎక్స్‌ప్రెస్‌వే 132వ పిల్లర్ వద్ద ద్విచక్ర వాహనం (టీఎస్07కే సీ5052)పై హసన్‌నగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అజర్(28) వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుర్తు తెలియని లారీ వెనుక నుంచి వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అజర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులకు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



14న ఎఫ్‌డీడీఐ స్నాతకోత్సవం

రాయదుర్గం: ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ స్నాతకోత్సవాన్ని ఈనెల 14వ తేదీన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ ప్రాంగణంలోని ఆడిటోరియంలో ఎఫ్‌డీడీఐ నాల్గవ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్య అతిథిగా, రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, వాకరూ సీఈఓ వి నౌషాద్ పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీడీఐలో కోర్సులు పూర్తి చేసిన వారికి డిగ్రీ పట్టాలతో పాటు బంగారు, వెండి పతకాలు అందిస్తారు.

నేడు లక్ష పుష్పార్చన

రాయదుర్గం: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో శనివారం లక్షపుష్పార్చన, ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశామని ఆలయ నిర్వాహక ప్రతినిధి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆలయంలో ఉదయం సాయిబాబాకు కాగడ హారతితో పూజలు ప్రారంభమవుతాయి.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

గచ్చిబౌలి: ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 50 మందికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.21.34 లక్షల చెక్కులను బాధిత కుటుంబాలకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభాగ్యులకు, నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా ఇస్తోందన్నారు. కార్యక్రమంలో చంద్రకాంత్‌రావు, రాజేందర్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, ప్రసాద్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనువిందు.. నృత్యాభినయం

మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం బెంగుళూరుకు చెందిన ఐక్యం కళాకారులు భరతనాట్య ప్రదర్శనతో అలరించారు. గణేశ పంచరత్న, కంజదళాయతాక్షి, దేవీస్తుతి, ఓంకార రూపిణి, తిల్లాన తదితర అంశాలను రాహుల్, అనఘ, ప్రకాశ్, నేహ ప్రమోద్, అనూష, వంద్య మహేశ్, అన్వేష, శుభ, సాత్విక సురేష్ ప్రదర్శించారు. శంకరానంద కళాక్షేత్ర పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ శిష్యబృందం నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. దాదాపు 40 మంది కళాకారులు పాల్గొన్నారు. గాత్రం శ్వేతాప్రసాద్, మృదంగం శ్రీధరాచార్య, వయొలిన్ సాయికోలంకల సహకారమందించారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



కార్యక్రమంలో ఐహెచ్‌ఆర్‌వో చైర్మన్ డాక్టర్ నేమ్‌సింగ్‌ప్రేమి

గోల్కొండ: మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నేమ్‌సింగ్ ప్రేమి శుక్రవారం టోలిచౌకి అక్బర్‌పురాలోని తెలంగాణ ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో జరిగిన మానవ హక్కుల పరిరక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ హక్కుల ఉల్లంఘనపై సమాజంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు. కార్యాలయాలు, గృహ సముదాయాలు తదితర ప్రాంతాల్లో మానవ హక్కుల ఉల్లంఘన యద్దేశ్చగా జరుగుతుందన్నారు. తమ దృష్టికి వచ్చిన మానవ హక్కుల ఉల్లంఘనపై నినదించాల్సిన అవసరం ఉందని అవసరమైతే స్థానికంగా ఉండే మానవ హక్కుల పరిరక్షణ సంఘం వారిని సంప్రదించాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన టీఎఫ్‌సీవో పదాధికారులకు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ చైర్మన్ మహ్మద్ నజీబ్, జైహింద్‌సింగ్, జగదీష్‌గౌడ్, రాజేందర్‌కుమార్, మహ్మద్ ఇస్మాయిల్, ఆజామ్ ఆలీ, డాక్టర్ రఫీయుద్దీన్ తదితరులున్నారు.

పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



శాసన సభ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న శోభాపాండే తదితరులు

గోల్కొండ: పండగ సందర్భాల్లో యువకులు సంయమనం పాటిస్తూ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ అన్నారు. గోల్కొండ కోటలో జరిగే దసరా ఉత్సవాల పత్రికను శుక్రవారం కమిటీ సభ్యులు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుకార్లను నమ్మకుండా క్రమశిక్షణతో పండుగ ఏర్పాట్లు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆయనను కలిసిన వారిలో ఎస్. రాజువస్తాద్, శోభాపాండే, మజహర్ తదితరులున్నారు.

15న దసరా సమ్మేళనం

చార్మినార్: శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 15న దసరా సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పాత నగర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీరాములు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీరాములు మాట్లాడుతూ..హనుమాన్‌నగర్‌లోని ఎస్కేవి బాంకేట్ హాల్‌లో సాయంత్రం 6 గంటలకు దసరా సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఆట పాటలు, ఆత్మీయ ఆలింగనాలు, పరస్పరం శుభాకాంక్షలు తెలపడానికి దసరా సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, చార్మినార్ జోన్ డిప్యూటీ కమిషనర్ శైలజ పాల్గొననున్నారన్నారు.